

కరీంనగర్: గంజ్‌లో సెల్ఫీ దిగుతున్న యువతులు



కరీంనగర్: వావిలాలపల్లిలో బతుకమ్మలతో వెళ్తున్న మహిళలు



హుజూరాబాద్‌టౌన్: బతుకమ్మసొల్ల వద్ద వేడుకల్లో పాల్గొన్న మహిళలు



కరీంనగర్: బతుకమ్మతో డిప్యూటీ మేయర్ చల్లా స్వరూపారాణి



కరీంనగర్: రాంనగర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు





కరీంనగర్: గోకుల్‌నగర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు










# పూల సింగిడి

## జిల్లాలో ఘనంగా సద్దుల బతుకమ్మ

కమాన్‌చౌరస్తా, అక్టోబర్ 22: సద్దుల సంబురాలు ఆదివారం జిల్లాలో అంబరాన్నంటాయి. ఆడబిడ్డల ఆటపాటలతో ఊరూరూ పూలవనాల్లా మారాయి. ఉదయం నుంచే మహిళలు తీరొక్కపూలతో ఓర్పుగా, అందంగా బతుకమ్మలను పేర్చారు. సాయంత్రం కొత్త బట్టలు ధరించి, గౌరమ్మకు పూజలు చేశారు. ఆ తర్వాత కూడళ్ల వద్ద బతుకమ్మలను ఉంచి ఆటపాటలతో హోరెత్తించారు. కరీంనగర్, హుజూరాబాద్, జమ్మికుంటతోపాటు పలు చోట్ల వందలాది మంది ఒక్కచోట చేరి ఆడారు. అనంతరం బతుకమ్మలను చెరువులు, కుంటలు, కాలువలతోపాటు ఏర్పాటు చేసిన తెప్పల్లో నిమజ్జనం చేశారు. 'పోయిరా గౌరమ్మ.. పోయిరావమ్మా' అంటూ వీడ్కోలు పలికారు. ఒకరికొకరు వాయినాలు ఇచ్చుకున్నారు. 'కొత్త సిబ్బి.. పాత సిబ్బి' అంటూ సత్తులు పంచుకొని తిన్నారు. కరీంనగర్‌లోని మార్క్‌ఫెడ్, రాంనగర్‌లోని రమా సహిత సత్యనారాయణ ఆలయం, గణేశ్‌నగర్, మానేరు ఒడ్డున ఉన్న బతుకమ్మ పాయింట్ వద్ద జరిగిన వేడుకల్లో రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ పాల్గొన్నారు. తిమ్మాపూర్ మండలం రామకృష్ణకాలనీలో జరిగిన వేడుకల్లో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి రసమయి బాలకిషన్, హుజూరాబాద్, జమ్మికుంట, వీణవంకలో జరిగిన వేడుకల్లో మండలి విప్, బీఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి పాల్గొన్నారు. చొప్పదండి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్ గంగాధర మండలం బూరుగుపల్లిలోని తన నివాసంలో బతుకమ్మను పేర్చారు.



గంగాధర: బూరుగుపల్లిలో బతుకమ్మను పేర్చుతున్న ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



చిగురుమామిడి: బతుకమ్మతో ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ దంపతులు



హుజూరాబాద్‌టౌన్: బతుకమ్మ వేడుకల్లో కుటుంబసభ్యులతో కలిసి పాల్గొన్న మండలి విప్ కౌశిక్‌రెడ్డి



కరీంనగర్: రాంనగర్ మార్క్‌ఫెడ్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు, యువతులు



కరీంనగర్: టవర్‌సర్కిల్ వద్ద...